


# కొడిగట్టిన దీపాలు

మొరవపల్లిరెడ్డి

అలలు !

ఎగసి పడుతున్న అలలు!

అలవోకగా ఒడ్డును తాకి వెనక్కు వెళ్తున్న అలలు! ... చెలియలి కట్టను దాటకుండా అలా అలా పరచుకొనివున్న ఆ విశాల వినీల సముద్రం మానవుడికి ఏదో సందేశం మౌనంగా ఇస్తున్నట్టుంది!

ఆ సైకత స్థలిలో నేల ఈనినట్టున్న జనం. జంటలు, ఒంటరివాళ్ళు రంగు రంగుల దుస్తులు. నేత్రపర్వంగా వుంది ఆ దృశ్యం!

కొన్త ఎడంగా విడిగా వున్నచోట ఇరువురు చిన్నారి పాపలతో తనూ ఓ పాపగా ఆడుకొంటున్న యువతిని చాలాసేపటినుండీ గమనిస్తోంది కుసుమ!

చేతిలోని బంతిని దూరంగా విసిరేసి కేరింతలుకొట్టుతూ వచ్చి ఆప్యాయంగా చాచిన యువతి చేతుల్లో ఇమిడిపోయింది మూడేళ్ళ పాప. ఆ పాపను అమాంతం గాలిలోకి ఎత్తిపట్టి ఒడలంతా ముద్దులతో నింపేసింది యువతి.

కుసుమముఖం విప్పారింది. కూర్చున్న చోటునుండీ లేచి ఆ యువతికేసి నడిచింది. చిరునవ్వుతో చేరువగా నుంచుంది.

యువతికళ్ళు కుసుమమీద నిలిచాయి. రెప రెపలాడిన కళ్ళల్లో గురుతించిన భావం స్పష్టమైంది.

''సరసవు కదూ? ఎన్నాళ్ళకెన్నాళ్ళకు?'' అంటూ మరింత దగ్గరగా నడిచింది కుసుమ.

కుసుమ, పాపకోసం చేతులు చాస్తే పాప ముఖం చాటేసేసరికి—

''అన్నయ్యతో ఆడుకో చిన్నీ! అంటీతో మాట్లాడివస్తాను!'' అంది సరస.

పాప చేతుల్లోనుండీ జారిపోయి ఐదేళ్ళ బాబు ప్రక్కన చేరింది.

సరస, కుసుమ చేతులను తన చేతుల్లో ఇముడ్చుకొని ''పది సంవత్సరాలైందను కొంటాను మనం విడిపోయి'' అంటూ ఆప్యాయంగా నొక్కింది.

ఇరువురూ, ఓ కంట పిల్లలను గమనిస్తూ ఇసుకలో చతికిలపడ్డారు. ''సుండల్'' అంటూ చింకిగుడ్డల కుర్రాడు ప్రక్కలో వచ్చి నుంచున్నాడు. వద్దన్నట్టు సైగ చేసింది సరస.

రెప రెప లాడే సిల్కుపమిటను పదిలంగా చేత్తో అదిమి పట్టింది కుసుమ. శుభ్రమైన వాయిల్ చీరను భుజాలచుట్టూ బిగించింది సరస.

ఇరువురి మనసూ గతంలోకి వెళ్ళింది.

పరికిణీలు కట్టే వయసులో, గుడివాడ దగ్గర ఓ పల్లెటూళ్ళో వుండే వారిద్దరూ. ఒకేబళ్ళో ఒకేక్లాసు చదివేవారు. కుసుమ తండ్రి మధ్యతరగతి వ్యవసాయదారు. నలుగురు మగపిల్లలమధ్య ఒక్కతే ఆడపిల్ల. పైగా తెల్లగా నాజూగ్గా వుండడంతో కుసుమంటే ఇంట్లో అందరికీ ప్రేమే! చవుకబారు పుస్తకాలు అద్దెకుతెచ్చి గడ్డివాములచాటునా, మామిడితోటలోనూకూర్చొని చదివేది. రంగు రంగుల ప్రపంచాన్ని ఊహించుకొని అందులో

తేలిపోయేది. రోజుకోరకంగా జుట్టు దువ్వుకొనేది

"దీనికన్నీ జాణబుద్ధులే! సినిమాస్టారు సనుకొంటుందీవయసుకే! మట్టి పిసుక్కునే వాడి కడుపునపుట్టి!" అంటూ ఓర్వలేని అమ్మలక్కలు సూటిపోటి మాటలు విసిరితే "అట్లాగే చూస్తూండండి!" అంటూ కళ్ళెగరేసి గజ్జెల గుర్రంలా వెళ్ళిపోయేది కుసుమ.

సరసకు సవతితల్లిపోరు! తండ్రి సబ్ పోస్టుమాస్టరు. ఇంట్లో చాకిరీతో, సవతి తల్లి సాధింపులతో పగలస్తమానం గడిచి పోయేది అయినా రాత్రుల్లో పాఠాలు అవీ గట్టిగా చదివి మంచి మార్కులే తెచ్చుకునేది. చామనఛాయలో రివటలా, ముఖంలో గూడుకట్టుకున్న దైన్యంతో ఎప్పుడూ దిగులుగా వుండేది సరస.

ఇద్దరూ కలిసికట్టుగా తిరిగేవారు. వారి సఖ్యత చాలా మందికి నచ్చేది కాదు.

చెరువుగట్టునో, పిల్లకాలువ ప్రక్కనో కలల్లో రాజకుమారుణ్ణి గురించి కలలు కంటూ తేలిపోయేది సరస.

ఏనాటికైనా పెద్ద సినీస్టారై గొప్పగా వెలిగిపోవాలని ఉవ్విళ్ళూరేది కుసుమ. మనసులువిప్పి మాట్లాడుకొనేవారు, ఒకరి భావాలొకరు మన్నించేవారు.

సరస తండ్రికి బదిలీ కావడంతో పదో తరగతి చదువుతున్న సరస కన్నీళ్లతో, కుసుమతో వీడ్కోలు పుచ్చుకుంది.

ఆ తరువాత పదేళ్ళకిలా—

శాంథోమ్ బీచ్‌లో తారసపడ్డారిద్దరూ.

ఆలోచనల నుండీ తేరుకొని—

"పెళ్లి చేసుకున్నావా లేక?!" అర్థోక్తిలో ఆపేసింది సరస.

అందంగా నవ్వి, తల అడ్డంగా తిప్పి, "చిన్నప్పుడు ఏమనుకున్నామో గుర్తులేదా?" మోచేత్తో పొడిచింది కుసుమ.

"అయితే ప్రతిజ్ఞ నిలబెట్టుకున్నావన్న మాట! ఏ ఏ సినిమాల్లో నటించావు?... ఎవరి సరసన నటించావు? చెప్పవోయ్!" చేతులు పట్టుకు ఊపేసింది ఆనందాతిశయంతో సరస.

వీళ్లిరువురి సంభాషణ కాస్త ఉచ్ఛ స్థాయిలో జరుగుతూండడంతో దగ్గరగా కూర్చున్న వారు, భాష నర్థం చేసుకోగలిగిన వారు తలలుతిప్పిచూడ్డం జరిగింది.

"అబ్బ! ఉండవోయ్! వీళ్ళు నన్ను పసిగట్టారంటే కష్టం!... కాస్త ఊపిరి పీల్చుకుందుకిలా దొంగలా వచ్చాను! ఈ దఫా ఎప్పుడైనా తాపీగావచ్చి నిన్ను కలుసుకుంటాలే! చిన్ననాటి చెలివి కదూ! ఆ మాత్రం కన్‌సెషన్ ఇస్తాలే! అన్నట్టు నీవెక్కడ వుంటున్నావు? శ్రీవారేం చేస్తుంటారు? పాపల పేర్లేమిటి?'

అప్పటిదాకా కళ్ళెదుటే ఆడుకున్న పిల్లలు కాస్త కనుపించకపోయేసరికి కంగారుగా లేచి వడివడిగా మనుష్యులమధ్య వెతక సాగిందిసరస.

* * *

దూరంగా పార్కు చేసిన నల్లటి అంబాసిడర్ కారునుండీ దిగివస్తున్న ఆజానుబాహుడూ, అతి సుందరుడూ అయిన వ్యక్తిని కళ్ళప్పగించి చూడసాగింది కుసుమ.

సరస చేతుల్లోనుండీ జారి "డాడీ!" అంటూ అతడికేసి పరుగెట్టారు పిల్లలు.

పాపని చేతుల్లో కెత్తుకొని నెమ్మదిగా వస్తున్న సరసకోసం నిరీక్షించసాగాడు సుధీర్.

పిల్లలవంక చూస్తూ నవ్వుతున్న ఆ దంపతులను దూరంనుండీ గమనిస్తున్న కుసుమ కించిత్ ఈర్ష్యననుభవించింది.

"సరసా! పసితనంలో కలలుకన్నట్టే మంచి భర్త! కారూ, పిల్లలూ పొంద గలిగావు. నిజంగా అదృష్టమంటే నీదే! నేనూ వున్నానెందుకూ?" అనుకోగానే కుసుమ కళ్ళు చెమర్చాయి.


సరసవాళ్ళ కారు తుర్రుమంది. బీచ్‌లో జనం పలుచబడసాగారు.

ఇసుకలో కాళ్ళు కూరుకుపోతూంటే తడి ఇసుక మరింత కాలిమీదకుతోసి ... ఇలా పిచ్చుకగూళ్ళు కట్టినరోజులే నయం! చీకూ చింతా లేకుండా గడిచిపోయాయి. ఇసుకతో కట్టిన ఇల్లు నిలువదనీ తెలిసీ, వర్షపురోజుల్లో బట్టలనిండా ఒంటినిండా మట్టి అంటినా లెక్కచేయకుండా అదేపనిగా గూళ్లు కట్టేవారు. అలా చేయడంలో తెలియని ఆనందమేదో లభించేది.

సినీస్టారౌదామనుకున్న కుసుమ కోరికను పురస్కరించుకొని కరణంగారబ్బాయి మద్రాసు లేవదీసుకెళ్ళి స్టూడియోలచుట్టూ తిప్పాడు. ఆ మైకంలో అతణ్ణి కాదనలేక అతడికి లొంగిపోయింది. సినిమాల్లో ఛాన్సు లైతే రాలేదుకానీ ...సినిమాలతో సంబంధం వున్న వ్యక్తులకు శీలాన్ని అర్పించుకోవాల్సిన ఛాన్సు మాత్రం తగిలింది. నిండా మునిగిన వాడికి చలేమిటన్నట్టు అయిపోయింది బ్రతుకు.

"నాన్న అనుమానపడుతారు. తిరిగి వచ్చేస్తా! ... ఈ లోగా నీ ప్రయత్నంలో నీవుండు" అని ఓ మురికి కూపంలాంటి గల్లీలో అద్దెగదిలో దిగవిడిచి తరలి వెళ్ళిపోయిన కరణంగారబ్బాయి తరువాత తిరిగి చూళ్ళేదు. చేతనున్నడబ్బు, ఒంటిమీదున్న నగా నట్రా కరిగిపోగా లేనిపోని జబ్బులు పట్టుకున్నాయి.

అఖరికి సినీనటి కాకపోయినా నాటకాల్లో చిల్లరనటిగా అనుభవం దక్కింది. ఢక్కా మొక్కలు తిన్న బ్రతుకులో బెరుకు వదలి



# సినిమాతారలు

శ్రీదేవి, సుజాత, జయసుధ, జయప్రద
ల ఫొటోల సెట్టు 5 రూ. ఏ. యన్నార్,
ఎన్టీఆర్, శోభన్‌బాబు, కృష్ణ, కృష్ణంరాజు
ల ఫొటోల సెట్టు 6 రూ. నాటి గాయకుడు
ఘంటసాల, నేటి గాయకుడు ఎస్. పి. బాల
సుబ్రహ్మణ్యం ఫొటోల సెట్టు 4 రూ.
సినీ తారల అడ్రసుల పుస్తకం 2 రూ.
ఈ క్రింది అడ్రసుకు ఎం. ఓ. చేసిన
వారికి పంపబడును.

**వై. కె. మూర్తి**
దాసరివారి వీధి - విజయవాడ. 2.

# దీర్ఘవ్యాధులకు ఉత్తమ వైద్యం!



దురభ్యాసములకులోనై
దాంపత్యసౌఖ్యం పొంద
లేనివారు, హెర్నియా.
చర్మవ్యాధులకు పోస్టు
ద్వారా వరిబీజము (బుడ్డ).
మూత్రవ్యాధులు,
ఇన్సోమ్నియా, దమ్ము,
ఉబ్బసమునకు ఆపరేషన్‌లేకుండ రండి.

**డా॥ దేవర,**
5/1 బ్రాడీపేట, గుంటూరు - 2
బ్రాంచీలు: 26, నార్త్ బోగ్ రోడ్, మద్రాసు - 17.
మార్వాడిగుడివద్ద, తెనాలి. ఫోన్. 551.


# లోచనం


తరాల అంతరాల
దురాగతాల దుమ్ము రేపుతుంటాయి!
పాతకాలపు పాతకాలు
మనిషి ఆలోచనలకు
మసిపూస్తూనే ఉంటాయి !
సామాన్యుడి వంతోపడ్డ అవకాశాలు
తాళ్ళు కొరికేసి తప్పించుకు పోతుంటాయి
అయినా మించిపోయింది లేదు—
కష్టాలతో వంగిన ప్రతి వెన్నెముకా
గాండీవమై నిలుస్తుంది !
దిక్కులేని దీనుల ఆర్తనాదాలు
దేవదత్త నిర్గత సమరనాదాలవుతాయి !
శాపగ్రస్త జీవితాలలో
దీపాలు వెలిగించడానికి
పదునెక్కిన ఆలోచనా లోచనం
పాశుపతమై ప్రజ్వలిస్తుంది !!

— అదృష్టదీపక్


పళ్ల డాక్టర్లు చెబుతున్నారు
చిగుళ్ల బాధలు, దంతక్షయం అరికట్టడానికి,
నియమానుసారంగా పళ్లను బ్రష్ చేసుకొని,
చిగుళ్లను మాలిష్ చేసుకోవాలి.

**ఫోర్‌హాన్స్ డబుల్ యాక్షన్ టూత్‌బ్రష్ వాడండి**

మీ పళ్లను శుభ్రపరచడంతోపాటు చిగుళ్లను మాలిష్
కూడా చేయడానికి ప్రత్యేకంగా రూపొందించబడింది.




పళ్లను బ్రష్ చేసుకోవడానికి, చిగుళ్లను
మాలిష్ చేసుకోవడానికి ఫోర్‌హాన్స్ పద్ధతి
నేర్చుకోండి. «పళ్లు, చిగుళ్లను గురించి తీసుకో
వలసిన శ్రద్ధ» అనే రంగుల పుస్తకం ఉచితంగా
కావాలంటే పోస్టు ఖర్చుకోసం 25 పైసల స్టాంపు
జతపరుస్తూ ఈ చిరునామాకు వ్రాయండి: ఫోర్‌హాన్స్
డెంటల్ అడ్వయిజరీ బ్యూరో, డిపార్ట్‌మెంట్
నెం. B57-219, పోస్టు బేగ్ 11463, బొంబాయి 400 020.
ఏ భాషలో కావాలో వ్రాయండి.

**ఫోర్‌హాన్స్ టూత్ బ్రష్‌లు**
ఇంటిల్లిపాది కోసం
అడల్ట్ (మీడియం మరియు సాఫ్ట్) * జూనియర్ * బేబి

Regd. T.M: Geoffrey Manners & Co. Ltd    219F-152 TEL.


# కొడిగట్టిన దీపాలు

పోయింది. అందినవరకూ దోచుకోవడమే ధ్యేయమైంది.

అందుకే సరస అదృష్టాన్ని తలచుకొని "కోరినవన్నీ పొందగల్గేవు! అదృష్టవంతురాలివి! నాదేముంది? ... నీవన్నట్టు నటినే! జీవితంలో" నిట్టూర్పు విడిచింది కుసుమ.

ఎవరో ఏదో సంకేతాన్ని అందజేయడంతో లేచి నెమ్మదిగా రోడ్డువేపు సాగిపోయింది కుసుమ.

* * *

పిల్లలనిద్దరినీ నిద్రపుచ్చి కర్టెను సరిచేసి జీరోవాల్టు బల్బు వెలిగించి హాల్లోకి వచ్చింది సరస. సోఫాలో కూర్చొని భార్యతో మంతనాలాడుతున్నాడు సుధీర్! ఆమె కళ్ళల్లో సంతృప్తితో కూడిన మెరుపు. తలవంచుకొని వంటగదికేసి నడిచింది సరస. వంటావిడ చిన్న పాత్రలో అన్నం, కూరలూ పెట్టి ఇచ్చింది.

**పాస్ గ్యారంటీ : ఫెయిలయిన ఫీజు వాపసు**

డైరక్టు **B.A., B.,Com.,** ఆంధ్రా యూనివర్శిటీ

తెలుగు, ఇంగ్లీషు మీడియం

పోసలు/ఓరల్ కోచింగ్ కలదు

వివరములకు Rs. 3/- M.O. చేయండి.

**H.O. విజయా ట్యుటోరియల్ కాలేజి,**

గూడూరు, నెల్లూరు జిల్లా * బ్రాంచి 14/47A కమలానగర, అనంతపూర్.

**బాధారహిత ప్రకృతిసిద్ధమైన ఆరోగ్యము మీదే!**

**స్త్రీల బాధలు ప్రత్యేకమైనవి**

**లోధ్ర**

75 సంవత్సరములకు పైగా
సుఖజీవనమునకు
లోధ్ర టానిక్‌ను
వాడిన స్త్రీలు ఎందరో

ఉచిత వైద్య సలహాకు
ఈ క్రింద పేర్కొనబడిన విలాసమునకు
ఈ కూపన్‌ను పూర్తిచేసి మీ జాబుతో పంపండి.

పేరు,__________
విలాసము:__________
__________PIN__________




**కేసరి కుటీరం (ప్రైవేట్) లిమిటెడ్** రాయపేట, మద్రాసు-14.

ఏజంట్లు: శీతారామ జనరల్ స్టోర్స్ ఏజన్సీస్ విజయవాడ — సికింద్రాబాద్ —

## కాలము చాలా విలువైనది

అక్టోబరులో S. S. C. పరీక్ష వ్రాసిన విద్యార్థులారా !

Regd by Govt., of A. P.

1980 అక్టోబరులో, S.S.C. పరీక్షలు వ్రాసి ఖాళీగా ఉన్న విద్యార్థిని విద్యార్థులకు అగ్రికల్చరల్ కోర్సులో రెండు నెలలు శిక్షణ ఇచ్చి ఈ క్రింది ప్రభుత్వ ఉద్యోగములలో నియమించుటకు అర్హులు ★ ఉచితము : భోజనము, పుస్తకములు, హాస్టలు, గ్రామరు గ్రూపు, షార్టుహేండ్ కుట్టుపనులు, టైలరింగ్, ఎంబ్రాయిడరీ నేర్పబడును. ఇవి కాక ప్రతి ఒక్కరికీ రు. 100/- స్టయిఫండు ఇవ్వబడును. స్త్రీలకు ప్రత్యేక హాస్టలు కలదు. ★ విద్యార్హత : 7 th class Passed to S.S.C., INTER, Degree Passed or Failed అయిన ఏ విద్యార్థిని విద్యార్థులైనను ఈ శిక్షణకు అర్హులు. ఉద్యోగము చేయువారు, ఇచ్చటికి రాలేని విద్యార్థులకు Posta l ద్వారా శిక్షణ ఇవ్వబడును. ★ ఉద్యోగములు : 1. Field Man 2. Field Asst. 3. Sub Asst. 4. Tech Asst. 5. Garden Supervisor 6. Sugar Caue Inspector. మొత్తము ఖాళీలు 180. శిక్షణా కాలము 2 నెలలు. ★ వయస్సు : 15 సం. నుండి 35 వరకు జీతము స్కేలు : 400/- నుండి 700/- వరకు. పై ప్రభుత్వ ఉద్యోగములు చేయుటకై శిక్షణ పొందు విద్యార్థిని విద్యార్థులు అన్ని వివరములకు ఈ క్రింది అడ్రసుకు ఈ ప్రకటన వెలువడిన 10 రోజులలోగా రు. 4/- M. O. ద్వారా పంపి అప్లికేషన్ మరియు ప్రాస్పెక్టసు పొందవచ్చును.

**PRINCIPAL,**

**Sri Venkateswara Technical Agriculural Traitning College,**

Post Box No. 30, Chilakaluripet-522616, GUNTUR [Dt].


# కొడిగట్టిన దీపాలు

గడప దాటబోతున్న సరసను "ఆయా! బేబీ ఒకటేతుమ్ముతూంది. రాత్రికి ఇక్కడికే వచ్చి కనిపెట్టుకొనివుండు!" హుకుం జారీ చేసింది ఇల్లాలు.

పెద్ద ఆవరణలో ఓ మూలగా వున్న రేకులషెడ్డులో రోజులా అన్నం తినబోతే సయించలేదు సరసకు. అందాల తారలా వెలుగొందుతూన్న కుసుమ పదే పదే గుర్తొచ్చింది. ఎంతయినా అదృష్టమంటే నీదే కుసుమా ! అనుకుంది.

తన కలలన్నీ తండ్రి మరణంతో కల్లలయ్యాయి. అర్ధాంతరంగా చదువాగిపోయింది. పీడా వదల్చుకుందుకు అన్నట్లు సవతి తల్లి ఓ ముసలిసంబంధాన్ని ఖాయపర్చితే తప్పించుకుందుకు ఇల్లువిడిచి పారిపోయింది. అష్టకష్టాలు పడి ప్రస్తుత యజమాని నీడలో తల దాచుకుంది. భార్యాభర్త లిద్దరూ డాక్టర్లు కావడంతో పిల్లలకు ఆయాగా స్థిరపడింది. కోరికలన్నీ చంపుకొని తనలోని ప్రేమనంతా పరాయిబిడ్డలమీద కుమ్మరిస్తూ బ్రతుకు బరువునీడుస్తున్న తనను ! గృహిణిగా ఊహించుకొని పొంగిపోయిన కుసుమ ముఖం గుర్తొచ్చేసరికి గుండెల్లో సన్నని మంట ప్రారంభమైంది ! పోనీ అలాగే ఊహించుకొనిలెమ్మని సరిపుచ్చుకుంది. కనీసం కుసుమ అయినా తను కలలుకన్నట్లు బ్రతుకుతోంది ! అదృష్టవంతురాలు !

నిట్టూర్చి ఎదురుగావున్నమేడవైపు కళ్లు తిప్పింది సరస. బాల్కనీలో రెండు నీడలు ఒకటయ్యాయి.

మసకేసిన కళ్లను పమిటచెంగుతో అద్దుకొని చింకి దుప్పటి చేతపుచ్చుకొని మేడకేసి నడిచింది సరస.

అదేసమయంలో—

మసిబారిన గదిలో ఓ మొరటువాడి నోట్లు సరసం భరిస్తూ !... సరసా!...ఇదే నా నట జీవితం !... నీ అదృష్టంతో పోల్చుకుంటే నే నెంత ? నిట్టూర్చింది కుసుమ.

కొడిగట్టిన దీపం, రెప రెప లాడింది — గదిలో. వత్తి సరిపి కాస్త చమురుపోసి చక్కదిద్దితేనే వెలుగు ! ఆడదాని బ్రతుకూ అంతే మరి ! గొణుక్కుంది కుసుమ !